
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక





ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 314 | సోమవారం 22 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# డిజిటల్ పాలన

## వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఏపీలో 751 పౌరసేవలు

- పాలనలో డిజిటల్ ట్రాన్సఫర్మేషన్
- సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ
- విశాఖలో జరిగిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో సీఎం చంద్రబాబు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయి
- గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లాం





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

పాలనలో డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ - డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ - మిగతా3లో



## అన్నా..! టీచర్ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రండి!!

### డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసి ఆహ్వానించిన మంత్రి లోకేశ్


**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 22):**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కలిశారు. శాసనసభ సమావేశాల విరామ సమయంలో పవన్ ఛాంబర్‌కు వచ్చిన లోకేశ్.. ఈనెల 25న నిర్వహించే డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో జరిగిన భారీ నియామకం కావటంతో.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. వైకాపా ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు దాదాపు 106 కేసులు వేశారని లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఏళ్ల తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ చెప్పారు.



## విజయవాడ ఉత్సవ్ వైభవం

# దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది



- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవం ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ
- ఈ ఉత్సవం విజయవాడ సాంస్కృతిక గౌరవాన్ని మరింతగా పెంచుతుంది
- అమ్మవారి దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా 'ఒక్క నగరం - ఒకే ఉత్సవం' అనే భావనతో నిర్వహణ జరుగుతుంది

## ఉద్యోగ, కార్మిక వ్యతిరేక బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్.



**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 22**

ఏపీలో ఉద్యోగుల పనిగంటలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీ దుకాణాలు, సంస్థల సవరణ బిల్లు-2025, ఫ్యాక్టరీ సవరణ బిల్లు -2025 లను శాసనసభ ఆమోదించటం దుర్మార్గం. ఫ్యాక్టరీలు దుకాణాలు ఇతర వాణిజ్య సంస్థల్లో పని చేసే ఉద్యోగుల రోజువారి పనిగంటలను 10కి పెంచుతూ, మహిళలకు రాత్రి షిఫ్టులకు అనుమతిస్తూ బిల్లులను సవరించడం విచారకరం. ఒకపక్క రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రైవేటు జపం చేస్తుండగా, మరోపక్క ఉద్యోగ, కార్మికుల హక్కులను హరించే విధంగా పని గంటలను పెంచారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వ కనుసన్నల్లో రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలకు పూనుకోవటం తీవ్ర ఆక్షేపనీయం. సరైన భద్రత ప్రమాణాలు లేకుండా మహిళలు రాత్రి షిఫ్టులలో విధులు నిర్వర్తించవచ్చని చెప్పటం తగదు. ఈ నిర్ణయాలతో ఉద్యోగ, కార్మిక వ్యతిరేక ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం మారిందనటంలో సందేహం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచిత నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఆయా బిల్లులపై పునరాలోచన చేసి, ఉద్యోగ కార్మిక వ్యతిరేక బిల్లులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అని సిపిఐ రామకృష్ణ అన్నారు

## దుర్గమ్మను దర్శించుకున్న హెూం మంత్రి అనిత

పాలనలో సీఎం, డిప్యూటీ సీఎం, లోకేష్‌కు శక్తి ఇవ్వాలని కోరుకున్నా

## విశాఖ, విజయవాడ మెట్రో టెండర్లకు గడువు పొడిగింపు

### టెండర్లలో జాయింట్ వెంచర్స్ పాల్గొనేందుకు అవకాశం

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబరు 22):**

విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైల్ టెండర్ల గడువును పొడిగించారు. విజయవాడ,విశాఖ మెట్రో రైల్ టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్ కు అవకాశం కల్పించారు. ప్రీ బిడ్డింగ్ మీటింగ్ కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతిపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పీ రామకష్ణా రెడ్డి తెలిపారు..అమరావతిలోని ఏపీ ఎంఆర్ సీఎల్ కార్యాలయం నుంచి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఫేజ్%-%1 లో విశాఖపట్నంలో 46.23 కిలోమీటర్లు,విజయవాడలో 38 కిలోమీటర్ల మేర ఉన్న 40 శాతం సివిల్ పనులకు టెండర్లు పిలిచినట్లు రామకష్ణా రెడ్డి చెప్పారు..అయితే టెండర్ నోటిఫికేషన్ విడుదల తర్వాత జరిగిన ప్రీ బిడ్ మీటింగ్ కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థలు పలు వినతులు ఎండీ దష్టికి తీసుకొచ్చారు...టెండర్లలో - మిగతా2లో



## ధర్మవరం లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ చర్యలు కట్టుదిట్టం!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 22:** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధర్మవరం పట్టణం లో పలు అమ్మవారి దేవాలయాల వద్ద మరియూ మెయిన్ సెంటర్ లలో ట్రాఫిక్ చర్యలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించినట్లు ధర్మవరం ట్రాఫిక్ ఎస్ ఐ ఎస్. వెంకట రాముడు పేర్కొన్నారు. ధర్మవరం డి ఎస్ పి హేమంత్ కుమార్ ఆదేశాలు మేరకు వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ట్రాఫిక్ చర్యలు గైకొన్నామని అన్నారు. ఈ మేరకు పట్టణం లో వివిధ చోట్ల ట్రాఫిక్ అవగాహన కల్పించారు ముఖ్యం గా పి ఆర్ టి సర్కిల్ అంజుమన్, కళా జ్యోతి బస్టాండ్, మాంగళ్య సెంటర్ గాంధీ నగర్ మొదలైన చోట్ల ప్రజలకు చిన్న చిన్న వ్యాపారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఆటో లు, ద్వి చక్ర వాహనాలు రోడ్డు నిబంధనలు పాటించి ఎక్కడ పడితే అక్కడ ఉంచారాదని, ఇతరులకు అసౌకర్యం కలిగించరాదని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవి నవరాత్రులు సందర్భంగా తొలిరోజు ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి సుభాష్ తండ్రి సత్యం

**అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి**



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 22:** దుర్గాదేవి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పూజలు చేశారు. సోమవారం విజయదశమి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత, శ్రీ సోమేశ్వర స్వామి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత, శ్రీ వేణుగోపాల స్వామివార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి రోజున కలశ స్థాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి, ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రజలు నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దేవాదాయ శాఖ అధికారులు భక్తుల సౌకర్యార్థం, ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే పలు ఏర్పాట్లు చేశారన్నారు. శ్రీ దుర్గాదేవి ఆశీస్సులతో రాష్ట్ర, రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు సుఖ శాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని పూజలు చేసినట్టు తెలిపారు.

## స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జి బి ఆర్ కళాశాల విద్యార్థులే వాలంట్రీ సేవలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 22:** స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జి బి ఆర్ కళాశాల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను గురించి అవగాహన కల్పించేందుకు క్లీన్ చేయటంలో వాలంటీర్లు గా తన వంతు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో జి బి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం పి అబ్బాయి రెడ్డి, జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆనంద రావు, కె రామకృష్ణ, పి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి -డాక్టర్ శివకృష్ణ



**రాప్తాడు, అంకుశం న్యూస్, సెప్టెంబర్ 22:** సమాజంలోని ప్రతి మహిళ తన ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ శివకృష్ణ సూచించారు. మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామంలో సోమవారం ఆరోగ్యవంతమైన స్త్రీ - శక్తి వంతమయిన కుటుంబం కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ సమాజములో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబము ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు తీవ్రమైన జబ్బులపై స్క్రీనింగ్ కంచెల దృష్టి సారిస్తున్నాయన్నారు. . రక్తపోటు, హీమోగ్లోబిన్, డయాబెటీస్ లాంటి వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా కౌమారదశ నుండి గర్భిణీ స్త్రీ వరకు తీసుకోవలసిన ఆరోగ్య సూత్రాలు, పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు. ప్రతి మహిళా వైద్య సిబ్బంది ఇచ్చే సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు పసుపుల బాబయ్య, ఎంపీటీసీ భర్త రామచంద్రారెడ్డి, పంచాయతీ సిబ్బంది, సూపర్వైజర్ లు నరసింహ , అరుణ, ఎం ఎల్ హెచ్ పి నూరీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు సందర్బంగా...

**వృద్ధులకు దుప్పట్లు అందజేసిన 40 వార్డు ఇంచార్జి అశోక్**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 22:** ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ధర్మవరం నియోజకవర్గం టీడీపీ యువనేత పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో వృద్ధులకు 40 వార్డు టీడీపీ ఇంచార్జి అశోక్ ఆధ్వర్యంలో దుప్పట్లు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో పశువుల నల్లప్ప, దాసరి ప్రసాద్, కొలకొండ ప్రతాప్, దాసరి నాగేంద్ర, దాసరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను కలిసిన ఎంపీ పార్థసారథి



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్ 22 :**శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి పుట్టపర్తిలో కలుసుకున్నారు సోమవారం సాయంత్రం శ్రీయుత జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ని తన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలసిన హిందూపురం ఎంపి బి.కె పార్థసారథి . జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కి ఈ సందర్భంగా ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై వారు కొద్దిసేపు చర్చించుకున్నారు.

## పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు సందర్బంగా గొట్లూరు శీనా ఆధ్వర్యంలో అన్నదానం!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 22:** గౌరవ ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ గారి పుట్టినరోజు సందర్బంగా గొట్లూరు గ్రామ అనాధ శరణాలయం నందు మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నదాన కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు గొట్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గొట్లూరు పరిటాల అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 22:** ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ, వార్డులలో తెదేపాశ్రేణులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గాంధీనగర్ లోగల శివాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పరిటాల శ్రీరామ్ పేరిటప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేకం అర్చన చేయించారు అనంతరం గాంధీ నగర్ తెదేపా కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేశారు అనంతరం పేద ప్రజలకు అల్పాహార విందు అందజేశారు. ఎన్టీఆర్ సర్కిల్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషంట్లకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.మధ్యాహ్నం పట్టణంలో గల రెండు అన్నాక్యాంటీన్ లలో పేద ప్రజలకు అన్న ప్రసాదం అందజేశారు. అంతరం ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగు మహిళలకు విందు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో గల పలు గ్రామ,వార్డులలో పేద ప్రజలకు చీరలు, దుప్పట్లు తెదేపా నాయకులు,కార్యకర్తలు పంపిణీ చేశారు.26 వ వార్డ్ ఎల్ సి కె పురంలో తెదేపా శ్రేణులు పేద ప్రజలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు.25 వ వార్డ్ లో గల తెదేపా నాయకులు స్థానిక మున్సిపల్ హైస్కూల్లో స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించి స్కూల్ ఆవరణ లోగల పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు.22వవార్డ్ సాయి నగర్ లోగల షిరిడి సాయిబాబా దేవాలయంలో స్థానిక తెదేపా నాయకులు పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.23వ వార్డ్ యాదవ వీధిలో తెదేప నాయకులు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య పరిసే సుధాకర్, శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, జి.మహేష్ చౌదరి ,ఫణి కుమార్, సందా రాఘవ, భీమనేని ప్రసాద్ నాయుడు రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, చట్టా లక్ష్మీనారాయణ, బొట్టు కృష్ణ, కేశగాల శ్రీనివాసులు, అద్ర మహేష్, పూజా మొబైల్ సాయి, రాంపురం శీన, టైలర్ గోపాల్, రావులచెరువు నాగూర్ ఉమర్, కుల్లాయప్ప, మార్కెట్ రహీం, జిలకరసీన,చింత పులుసు పెద్దన్న, కత్తుల బాబ్జి, కిరోసిన్ పోతలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తొగట వీధిలో అమ్మవారి శాంతకళా చౌడేశ్వరి దేవి అలంకరణ!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 22:** పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో మొదటి రోజు అమ్మవారు శాంత కళా చౌడేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు దాసరివెంకటేశు ( చిట్టి ) దసరా దేవీ నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేసారు.

## డిజిటల్ పాలన

-మొదటిపేజీ తరువాయి

ఈ-గవర్నెన్సు సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ%-%కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. oo

## విశాఖ, విజయవాడ మెట్రో టెండర్లకు గడువు పొడిగింపు

-మొదటిపేజీ తరువాయి

పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్ కు అవకాశం ఇవ్వాలని,పనులను చిన్న చిన్న ప్యాకేజిలుగా విభజించి టెండర్లు పిలవాలని కోరారు...దీనిపై ఉన్నతాధికారులతో చర్చించిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు..కాంట్రాక్ట్ సంస్థల వినతి మేరకు టెండర్లలో పాల్గొనేందుకు జేవీలకు అవకాశం కల్పిస్తున్నామని...అయితే గరిష్టంగా మూడు కంపెనీలు కలిసి జాయింట్ వెంచర్ గా పాల్గొనే అవకాశం ఇస్తున్నామని తెలిపారు..దీనివల్ల ఎక్కువ కంపెనీలు టెండర్లలో పాల్గొనే చాన్స్ ఉంటుందన్నారు. మరోవైపు రెండు ప్రాజెక్ట్ లను రికార్డు టైంలో 2028 నాటికి పూర్తి చేయడంతో పాటు నిర్మాణ వ్యయం పెరిగిపోకూడదనే ఉద్దేశంతో పనులను చిన్న చిన్న ప్యాకేజిలుగా విభజించడం లేదని అన్నారు..ఇతర రాష్ట్రాల్లోని మెట్రో ప్రాజెక్ట్ ల అధ్యయనం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు రామకష్ణా రెడ్డి.విశాఖపట్నం మెట్రో టెండర్లకు అక్టోబర్ 10వ తేదీని,విజయవాడ మెట్రో రైలు టెండర్లకు అక్టోబర్ 14 వ తేదీ గడువు విధించినట్లు ఏపీఎంఆర్సీఎల్ ఎండీ రామకష్ణా రెడ్డి చెప్పారు.

## దుర్గమ్మను దర్శించుకున్న హోం మంత్రి అనిత



**(అంకుశం ప్రతినిధి, విజయవాడ, సెప్టెంబరు 22):**
దసరా ఉత్సవాల్లో భాగంగా విజయవాడలో వెలసిన కనకదుర్గమ్మను హోం మంత్రి అనిత సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది. దుర్గమ్మ దయ అందరిపై ఉండాలి. ఉత్సవాల ఏర్పాట్లు చాలా బాగున్నాయి. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉన్నాయి. పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ కు శక్తి,మంచి ఆరోగ్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరుకున్నాను. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్లపాటు ఉండాలని దుర్గమ్మను కోరుకున్నాను. రాష్ట్రంపై సైకోల కళ్ళు పడకూడదని దుర్గమ్మను వేడుకున్నా అని వెల్లడించారు.

## చేనేత వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్

**దసరా, దీపావళికి భారీ ఆఫర్**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత**



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 22):** దసరా, దీపావళి నేపథ్యంలో ఆప్కో భారీ డిస్కౌంట్ ప్రకటించింది. పండగలను తెలుగుదనం ఉట్టిపట్టేలా జరుపుకోడానికి చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ అందజేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేత పరిశ్రమ అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో వైపు చేనేత వస్త్రాల అమ్మకాలపై ప్రత్యేక దష్టి సారించింది. ఇందుకోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహిస్తోంది. అదే సమయంలో చేనేత దుస్తుల వినియోగంలో పెరిగేలా భారీ డిస్కౌంట్లు అందజేయడంతో పాటు ఈ కామర్స్ లో అమ్మకాలకు పెట్టింది. నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేనేత దుస్తులను డోర్ డెలివరీ చేస్తోంది. ఈ నేపథ్యంలో దసరా, దీపావళి పండగలను దష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశాలతో ఆప్కో నిర్ణయించింది. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 92 ఆప్కో షో రూమ్ లున్నాయి. ఈ షో రూమ్ ల్లో కొనుగోలు చేసే చేనేత వస్త్రాలపై 40 శాతం మేర భారీ డిస్కౌంట్ అందజేయనున్నారు. ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి, దసరా, దీపావళి పండగలు తెలుగింటి సంప్రదాయంలో ఘనంగా నిర్వహించుకోడానికి ఈ భారీ డిస్కౌంట్ దోహదపడడం ఖాయమని ప్రభుత్వం భావిస్తోంది. దసరా, దీపావళి పండగ నేపథ్యంలో ఆప్కో షో రూమ్ ల్లో చేనేత వస్త్రాల కొనుగోలుపై 40 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. చేనేత వస్త్రాలపై 40 శాతం డిస్కౌంట్ తో వినియోదారులకు ఆర్థికంగా ఎంతో మేలు కలుగుతుందన్నారు. అదే సమయంలో చేనేత దుస్తుల అమ్మకంతో నేతన్నలకు కూడా ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. దసరా, దీపావళి పండగలను దష్టిలో పెట్టుకుని వినియోగదారులు, చేనేతల కుటుంబాల్లో ఆనందాలు నింపడమే లక్ష్యంగా 40 శాతం డిస్కౌంట్ అందజేస్తున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు తెలుగింటి సంప్రదాయానికి నిలువెత్తు ప్రతిబింబమన్నారు. ఇంటిల్లపాది చేనేత దుస్తులు ధరించి నేతన్నలకు అండగా నిలుద్దామని, దసరా, దీపావళి పండగలను సంతోషంగా జరుపుకుందామని మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

## విజయవాడ ఉత్సవ్ వైభవం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుంది

**అమరావతి** విజయవాడ ఉత్సవ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవం ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ కార్నివల్‌గా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్పీకర్ కార్యాలయంలో శాసనసభ్యులు బోండా ఉమా, గద్దే రామ్మోహన్, బోడె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ ఉత్సవానికి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు పున్నమి ఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఎంజీ రోడ్, ఘంటసాల సంగీత కళాశాల, విజయవాడ ఎక్స్పో వేదికలపై జరిగే ఈ ఉత్సవం విజయవాడ సాంస్కృతిక గౌరవాన్ని మరింతగా పెంచుతుందని తెలిపారు. అమ్మవారి దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా 'ఒక్క నగరం %-% ఒకే ఉత్సవం' అనే భావనతో నిర్వహణ జరుగుతుందని స్పీకర్ అన్నారు. ఈ ఉత్సవం లో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. దేవి కనకదుర్గ అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# విజయవాడ ఉత్సవ్" తో రాజధాని అమరావతికి మరింత గుర్తింపు.

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి హెలికాప్టర్ రైడ్ ప్రారంభించిన మంత్రి.






**అంకుశం ప్రతినిధి విజయవాడ : సెప్టెంబర్ 22:** సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో చేపట్టిన "విజయవాడ ఉత్సవ్"తో రాజధాని అమరావతికి మరింత గుర్తింపు తీసుకురానుందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ వేడుకల సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు, పర్యాటకులకు వినోదం, ఆకర్షణ కలిగించేలా విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో హెలికాప్టర్ రైడ్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, యువ నాయకులు కేశినేని వెంకట్, గద్దె క్రాంతి, బొండా సిద్ధార్ధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..దసరా ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం విజయవాడ ఉత్సవ్ లను తిలకించి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ ను చరిత్రలో నిలిచిపోయేలాగా నిర్వహిస్తున్నారని తెలిపారు.
ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి సందర్భంగా విజయవాడకు విచ్చేసే భక్తులకు, సందర్శకులకు ఒక ప్రత్యేక అనుభూతి కలిగించడానికి హెలికాప్టర్ రైడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కృష్ణమ్మ పరవళ్ళు, ఇంద్రకీలాద్రి పర్వతం, నగర అందాలు ఆకాశం నుంచి వీక్షించే అరుదైన అవకాశం ఇది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వినోదం కలుగడమే కాకుండా, పర్యాటక రంగానికి విశేష ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. కొత్త ప్రయోగాలు, వినూత్న ఆలోచనలు విజయవాడ ప్రతిష్టను జాతీయ స్థాయికి చేర్చుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. విజయవాడ ఉత్సవ్ లో భాగంగా భవిష్యత్తులో కూడా పర్యాటక అభివృద్ధి దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు విజయవాడను ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తామని ఎంపీ శివనాథ్ గారు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గౌట్టుముక్కల గౌట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి చరణ్ యాదవ్, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు నాగుర్, తెలుగుయువత నాయకులు వడ్లమూడి వంశీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్
- పి జి ఆర్ ఎస్ కు 540 అర్జీలు






**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 22:** - అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పరుగులు పెట్టించాలనిజిల్లాలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగ, సిబ్బంది అంకిత భావం కలిగి సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోలా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ అనంతపురం కు జిల్లా ఎంతో విశిష్టత ఉందని అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్పష్టం చేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి సంబంధిత శాఖ అధికారులు సమయపాలన పాటించి నిర్ణీత సమయానికి హాజరుకావాలని ప్రతి అంశంలో సమయాన్ని పాటించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. 3 0 7 8 ఫీడ్ బ్యాక్ సరిగా నమోదు కాని పరిస్థితి సరైనది కాదన్నారు. చిన్న చిన్న విభాగాలకే అయిన సంబంధిత శాఖ అధికారులు అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి అందులో ఉన్న విషయాలను గ్రహించి నాణ్యమైన పరిష్కార మార్గం ద్వారా సమస్యలను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలోఅత్యంతవెనుకబడిన జిల్లాలో ఒకటిగా నివేదికలు రావడం ఆందోళన కలిగించిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలను మండల డివిజన్, స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై నిర్లక్ష్యాన్ని వీడి నిర్ణీత సమయంలో సమస్యలను పూర్తి చేయాలన్నారు. ప్రధాన కేంద్రంతో పాటు క్షేత్రస్థాయి లో ని అన్ని శాఖ అధికారులు బాధ్యతగా పనిచేసే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్టాట్యూటరీ మీటింగ్ సోమవారం నాటికి ముగిసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం ఆర్డీవోలు ,డిపిఓలు, డీఏవోలు గ్రీవెన్స్ రీ డ్రెస్ ల్ పై తప్పనిసరిగా ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ ,పోలీస్, సర్వే శాఖలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నందున వీటిని పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారని ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, ఎస్ డి సీలు ఆనంద్, మల్లికార్జున, తిప్పే నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖలకు చెందిన అధికారులు అర్జీదారుడు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను విరివిగా నాటండి

- చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్.





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి-సెప్టెంబర్,22:-** జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలను నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు అటవీశాఖ వన విభాగం అధికారులు కలెక్టర్, జేసీలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన జిల్లాలో చేపట్టినందుకు మొక్కల పెంపకంపై కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్లాంటింగ్ సీజన్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, పౌరులు ఒక కోటి మొక్కలను విరివిగా నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని పిలుపునిచ్చారు. దీని కొరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సామాజిక వన విభాగం ఆధ్వర్యంలోని 15 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచడమైనది. అదనంగా ఇతర ప్రదేశాల నుండి ఈ ప్రాంతానికి అనుకూలమైన స్థానిక ప్రజలకు కావలసిన మొక్కలను ఇతర ప్రదేశాల నుండి కూడా తెప్పించుకొనుటకు మౌఖిక అనుమతులను ఇవ్వడం జరిగిందని అన్నారు. కావున జిల్లాలోని రైతులు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు మొదలగువారు వారి వారి వ్యక్తిగత మరియు సామాజిక ప్రదేశాలలో నాటడానికి కావలసిన మొక్కల వివరాలను శ్రీ సత్యసాయి జిల్లా సామాజిక వనవిభాగం డివిజనల్ అటవీ శాఖ అధికారి వారికి వెంటనే తెలపాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇప్పుడు అందుబాటులో ఉన్న 15 లక్షల మొక్కలను అక్టోబర్ రెండో తేదీ నాటికి నాటాలన్నారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి సోషల్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాసులు, అధికారులు ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో బదిలీలు సాధారణం

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 22:** ఎక్కడైనా ప్రభుత్వ విధుల్లో బదిలీలు సాధారణమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీవో కార్యాలయ పరిధిలో పనిచేసి బదిలీలపై వెళ్లిన ఉద్యోగులను సోమవారం సన్మానించారు. రాప్తాడు మండలం డిప్యూటీ ఎంపీడీఓ గా పనిచేసిన జి.ఆనంద్ ప్రసాద్ ఎంపీడీవో గా ప్రమోషన్ పై రొద్దం మండలానికి, లీపంచాయతీ కార్యదర్శి అరుణ గాండ్లపర్తి నుంచి సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లికి, అదేవిధంగా గతంలో బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శులను, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందిని సర్పంచులు, సెక్రటరీలు సన్మానించారు.



## జూన్‌లోగా 2.61 లక్షల టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తాం


- మౌళిక వసతులు, పెండింగ్ బకాయిలకు కలిపి రూ. 7,280 కోట్లు అవసరం
- గత ప్రభుత్వం 4,39,841 ఇళ్లను రద్దు చేసేసింది
- అసెంబ్లీలో టిడ్కో ఇళ్లపై సభ్యులు అడిగి ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 22):** గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లలో అనేక అవకతవకలకు పాల్పడిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆరోపించారు..వచ్చే జూన్ నెలాఖరు లోపు టిడ్కో ఇళ్లను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల పరిస్థితి,లబ్దిదారులకు ఇళ్ల అప్పగింతపై పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. 2014-2019 లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 ఇళ్లను కేటాయించిందన్నారు. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు జారీ చేయడంతో పాటు టెండర్లు కూడా పిలిచి పనులు ప్రారంభించామన్నారు. అయితే గత ప్రభుత్వం ఈ 5 లక్షల ఇళ్లను 2,61,640 కు తగ్గించేసింది. అంటే మొత్తంగా 4,39,841 ఇళ్లను రద్దు చేసేసిందన్నారు. ఈ ఇళ్లను కూడా పూర్తిచేయలేదు..అత్యాధునిక షీర్ వాల్ టెక్నాలజీతో ఇంటి సామాగ్రి కూడా అత్యాధునికమైన నాణ్యమైనది వాడేలా అన్ని వసతులు, పార్కులు, డ్రెయిన్లు, కమ్యూనిటీ హాళ్లు,హాస్పిటల్ వంటివి కూడా నిర్మించేలా డిజైన్ చేసాం. కానీ గత ప్రభుత్వం వాటన్నింటినీ నాశనం చేసింది. 2019 మే నాటికి 77,350 ఇళ్లను 90 నుంచి 100 శాతం పూర్తిచేసాం.కానీ గత ప్రభుత్వం ఇళ్లను పూర్తి చేసినా ఎక్కడా మౌళిక వసతులు మాత్రం కల్పించలేదన్నారు మంత్రి. 103 యూఎల్ బీలలో పనులు ప్రారంభిస్తే గత ప్రభుత్వం 88 యూ ఎల్ బీలకు పరిమితం చేసి 15 వేల ఇళ్లను పూర్తిగా తొలగించేసింది. కేవలం 1,77,546 ఇళ్లు పూర్తి కాగా 84,094 ఇళ్లు నిర్మాణం జరుగుతున్నాయి. గత ప్రభుత్వం నిధుల విషయంలో కూడా జీవోలు ఇచ్చింది తప్ప. డబ్బులు ఇవ్వలేదు...లబ్దిదారుల వాటా తగ్గించామని చెప్పి జీవోలు ఇచ్చారు తప్ప నిధులు ఎక్కడా విడుదల చేయలేదు.కాంట్రాక్టర్లకు ఇవ్వవలసిన 3100 కోట్లు ఇవ్వలేదు. మిగిలిన ఇళ్లు,ఇన్ ఫ్రా కోసం 3302 కోట్లు అవసరం...మొత్తంగా ప్రాజెక్ట్ పూర్తికి 7280 కోట్లు అవసరం అవుతుందని అంచనా వేసాం...ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి హడ్కో నుంచి 4450 కోట్లు రుణం తీసుకుంటున్నాం...లబ్దిదారులకు ఇచ్చే ఇళ్ల మీద రుణాలు 1725 కోట్లు తీసుకుంటున్నాం...అమత్ పథకం నిధులు 225 కోట్లు ఖర్చు పెట్టేలా మొత్తం ప్రాజెక్ట్ డిజైన్ చేసాం...మరో 818 కోట్లు వివిధ రూపాల్లో తీసుకునే ఆలోచనలో ఉన్నాం. 2014-19 లో ఎంపిక చేసిన లబ్దిదారుల్లో 52,192 మందిని అనర్హులుగా ప్రకటించి వారికి ఇళ్లు ఇవ్వలేదు.గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకుండానే లబ్దిదారుల పేరు మీద లోన్ లు తీసుకుందని మంత్రి చెప్పారు...దీంతో బ్యాంకుల నుంచి లబ్దిదారులకు ఒత్తిడి రావడంతో 140 కోట్లను ఈ ప్రభుత్వం చెల్లించింది...ఇళ్లకు అప్పటికే రంగులు వేసినప్పటికీ గత ప్రభుత్వం పార్టీ రంగులు వేసుకుందని...దీనికి సంబంధించి కూడా కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వలేదన్నారు. ఇక ప్రతినెలా కట్టాల్సిన 6కోట్ల రూపాయిలను కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మొత్తంగా వచ్చే జూన్ నాటికి 2,61,640 ఇళ్లను పూర్తి చేసి అన్ని మౌళిక వసతులు కల్పించేలా ముందుకెళ్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈలోగా ఇళ్లు పూర్తయ్యే చోట ప్రతి శనివారం లబ్దిదారులకు ఇళ్లు కేటాయించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు.

## ఆర్డీటీ సంస్థ ను కాపాడండి

- అసెంబ్లీలో గళం విప్పిన పరిటాల సునీత
- మా జిల్లాకు గొప్ప వరం..
- ఆ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రిజిస్ట్రేషన్ చేయించండి
- రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సునీత






**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 22:** దేశంలోనే అత్యంత కరవు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆర్డీటీ సంస్థ ఒక వరం లాంటిదని.. ఆ సంస్థను కాపాడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే సునీత జీరో అవర్ లో ఆర్డీటీ సమస్య గురించి, లఘు చర్చ సందర్భంలో వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యల్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. గత 50సంవత్సరాలకు పైగా అనంతపురం జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 152 మండలాల్లో, సుమారు 4వేల గ్రామాల్లో, 5లక్షల కుటుంబాలకు ఈ సంస్థ ద్వారా సేవలందుతున్నాయన్నారు. సుమారు 20లక్షల మందికి పైగా ఈ సంస్థపై ఆధారపడ్డారన్నారు. వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణాలు, క్రీడలపరంగా ఈ సంస్థ చాలా సేవలందిస్తోందన్నారు. ఆర్డీటీ అంటే ఏ పార్టీకో, కులానికో, మతానికో సంబంధించింది కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన కీలకమైన సేవలు ఆగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై జిల్లా టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు రాష్ట్ర ఎంపీల సహకారంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన లేదని.. అందుకే సభ ద్వారా కేంద్రానికి ప్రతిపాదన పంపించాలన్నారు. ఇప్పటికే మంత్రి లోకేష్ మాంచో ఫెర్రర్ తో సమావేశమై ఆర్డీటీ సేవలు ఆగకుండా కొనసాగేలా కేంద్రంతో మాట్లాడతామని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

**మా జిల్లా రైతులను ఆదుకోండి.. పరిటాల సునీత**

సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రెండవ సారి లఘు చర్చ సందర్భంలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు అవకాశం రాగా.. జిల్లా రైతుల ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో కేవలం వర్షాధారంగానే 7లక్షల హెక్టార్ల వరకు పంటలు సాగవుతాయని.. ప్రతి ఏటా అతివృష్టి లేదా అనావృష్టి వలన పంటలు నష్టపోతున్నారన్నారు. మాకు ప్రధాన పంట వేరుసెనగ అని.. ప్రతి ఏటా పంటలు వేయడమే తప్ప లాభం తీసుకున్న సందర్భాలే లేవన్నారు. కనీసం పెట్టుబడులు కూడా రాక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందన్నారు. ఈసారి కూడా ఖరీఫ్ సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం కింద 7వేల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వర్షాలు సకాలంలో రాక పంటలు వేయలేకపోయారన్నారు. అరకొరగా విత్తనం సాగైనా.. వర్షాలు లేక అది ఎండిపోయిందన్నారు. ఆగష్టు నెలలో కురిసిన వర్షానికి కొంత వరకు పంట సాగైనా అది కూడా సరిగా లేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఇన్సూరెన్స్ వ్యవస్థను నాశనం చేశారన్నారు. ప్రీమియం మేమే చెల్లిస్తామంటూ.. రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మరోసారి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. కాకపోతే ఈ ఏడాది ఇన్సూరెన్స్ కొంత మంది చేసుకోలేకపోయారన్నారు. అక్కడక్కడ ఈ-క్రాప్ కూడా చేయించుకోలేదన్నారు. అలాంటి రైతులకు మరోసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# రుడా నిధులు దుర్వినియోగం పై విచారణ జరిపించాలి

## -అసెంబ్లీ లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

- బలభద్రపురం ఊరచెరువు కోసం మంజూరు చేసిన కోటి యాభై లక్షలు ఏమైపోయాయో విచారణ చేయించండి
- జిబిఆర్ అనే ఒక ప్రైవేట్ కళాశాలకి బ్యూటిఫికేషన్ కోసం 39 లక్షలు ఎలాఇచ్చారు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 22:** అనపర్తి నియోజకవర్గం లో ఉన్న సమస్యని మీ ద్వారా మంత్రి నారాయణ రెడ్డి కి తీసుకెళ్తా ఉన్నా అధ్యక్షా.. అనపర్తి నియోజకవర్గం లో బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఊర చెరువుని రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ ఫండ్స్ కోటి 50 లక్షల రూపాయలతో గత ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తాం బ్యూటిఫికేషన్ చేస్తాం అని దానిని పూర్తిగా దుర్వినియోగం చేసిన పరిస్థితి ఉందని ఏదైతే హైడ్రాలిక్ పర్టిక్యులర్స్ పట్టించుకోకుండా ఆ గ్రామానికి వరదలు వస్తే ఆనీటిని ఈ చెరువు లోకి తీసుకొచ్చి ఈ చెరువు నుండి బయటకు వెళ్లే విధంగా ఆనాటి ప్రభుత్వం 2014 - 2019 లో అభివృద్ధి చేస్తే దానిని పూర్తిగా నిర్వీర్యం చేసి ఇవాళ దానిని చేపల పెంపకానికి కూడా వీలుకాకుండా చేయడం జరిగిందని దాదాపుగా ఎనిమిది మాసాల క్రితం అధికారులని అక్కడికి పిలిపించి సమీక్ష చేసి జిల్లా కలెక్టర్ కి అదేవిధంగా విసి ఇన్చార్జిగా ఉన్న రాజమండ్రి మున్సిపల్ కమిషన్ కి రిటేన్ గా కంప్లైంట్ ఇస్తే ఇప్పటి వరకు దానిపైన చర్యలు లేవు అక్కడ ఇప్పుడు ఫిషర్ మేన్ కి ఇబ్బందికరంగా మారిందని ఆ చెరువు పైన ఎంక్వైరీ జరిపి కోటి 50 లక్షలు ఏ విధంగా దుర్వినియోగం చేశారో చెప్పమంటే అప్పటి రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ గా ఉన్న ఆయన అదనంగా దానికి 70 లక్షలు ఇచ్చి దానిని బాగు చేస్తామని చెప్పారు. తప్పించిన కోటి యాభై లక్షల రూపాయలు ఏమైనాయి అని విచారణ చేయలేదు ఆ 70 లక్షల కూడా శాంక్షన్ చేయలేదు. ఇవాళ ముంపు వస్తే గ్రామం పరిస్థితి ఏ విధంగా ఉంటుందనేది భయానికంగా ఉన్న పరిస్థితి చూస్తున్నాం అంతేకాకుండా ఏదైతే ఒక ప్రైవేట్ కళాశాల పనులు నిమిత్తం రూడా ఫండ్స్ ఏ విధంగా ఇచ్చారు అనేది కూడా అనపర్తి లో ఉన్న జిబిఆర్ కళాశాల ఒక ప్రైవేట్ కళాశాలకి దానికి బ్యూటిఫికేషన్ కోసం 39 లక్షలు ఎలాఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ప్రైవేటు కళాశాలకు రుడా ఫండ్స్ ఏ విధంగా ఇచ్చారు. అన్నదాని పైన ఇప్పటికీ కూడా అధికారులు చర్యలు తీసుకోని పరిస్థితి అందుకే మీ ద్వారా మంత్రిని కోరేది. వీటిపైన సమగ్రమైన విచారణ చేసి, బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోని గ్రామాన్ని రక్షించాల్సిందిగా కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

# ప్రయివేట్ ఆసుపత్రుల దోపిడీ ని కట్టడి చేయండి

- డాక్టర్ పోతుల నాగరాజు విజ్ఞప్తి

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 22 :**అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ప్రవేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని విచ్చలవిడిగా పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తూ సక్రమంగా వైద్యం అందించకుండా ప్రాణాలను బలి తీసుకుంటున్నారని వారిపై కఠినంగా వ్యవహరించాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు పోతుల నాగరాజు జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తిచేశారుఅనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం రోగులకు అందక జిల్లాలో మెజారిటీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనేక మంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. దీనికి కారణం ప్రభుత్వ ఆసుపత్రుల లో పని చేస్తున్న సిబ్బంది సరిగా విధులకు హాజరు కాకుండా ఉండడం, అక్కడ వసతులు సరిగా లేక పోవడం,రోగ నిర్ధారణ కోసం ఏర్పాటు చేసిన పరికరాలు సక్రమంగా పని చేయక పోవడం, సిబ్బంది నిర్లక్ష్యం వలన అనేకమంది ప్రజలు ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లడం జరుగుతుంది. అని పోతుల నాగరాజు అన్నారు. జిల్లాలో దళారులను ఏర్పాటు చేసుకొని గ్రామ స్థాయిలో పని చేసే RMP లతో రోగులను తమ ఆసుపత్రి కి వచ్చే విదంగా కమీషన్ ఇచ్చి రోగులను తరలించే వ్యాపారం జరుగుతుంది. ఇక్కడ ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు అమలు చేయని ఆసుపత్రులు, నర్సింగ్ హెూమ్ లు, ల్యాబ్ లు, దయాగ్నోక్ సెంటర్ లు పెద్ద ఎత్తున రోగుల తో వ్యాపారం ఒక వైపు ఆరోగ్య శ్రీ నిధుల కోసం మరొక వైపు ఈ ప్రయివేట్ ఆసుపత్రు లు పని చేస్తున్నాయి. అని పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎక్కడ కూడా నాణ్యమైన వైద్యం అందక ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయిన పరిస్థితి జిల్లాలో ఉంది.జిల్లా కలెక్టర్ గా మీరు చొరవ చూపాలని అన్ని రకాల రోగాల సరైన వైద్యం అందే విదంగా ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షన చేయాలని, ప్రయివేట్ ఆసుపత్రుల దోపిడి పైన చర్యలు చేపట్టాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS ) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ టీషర్ట్ లతో అసెంబ్లీకి బిజెపి ఎమ్మెల్యే లు

- GST 2.0 సంస్కరణలతో అన్నీవర్గాలవారికి లబ్ధి-మంత్రిసత్యకుమార్, ఎమ్మెల్యే నల్లమిల్లి





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 22:** GST 2.0 సంస్కరణలతో అన్నీ వర్గాల వారికి లబ్ధి చేకూరిందని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలుపుతూ అసెంబ్లీ సమావేశాలకు '»NEXT GEN GST థాంక్యూ మోడీ హ్యాస్ ట్యాగ్ టి షర్ట్ లను ధరించి వెళ్ళుతున్న వారిలో వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,బిజెపి శాసనసభ నేత,విశాఖపట్నం నార్త్ శాసనసభ్యులు పెన్మత్స విష్ణుకుమార్,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,శాసనమండలి వైస్ చైర్మన్ జకియా ఖానం, జమ్మలమడుగు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి, ఆదోని శాసనసభ్యులు డా.పార్థసారధి,ఎచ్చెర్ల శాసనసభ్యులు ఈశ్వరరావు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పోతుల సునీత ఉన్నారు.

## న్యూఢిల్లీ ఎంపీ కుమారి బాన్సురి స్వరాజ్ మర్యాద పూర్వకంగా సత్కరించిన ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 22:**రాజమహేంద్రవరం పర్యటనకు విచ్చేసిన న్యూఢిల్లీ ఎంపీ కుమారి బాన్సురి స్వరాజ్ కి బిక్కవోలు శ్రీ లక్ష్మి గణపతి ఫొటోను అందచేసి, శుభాకాంక్షలు తెలిపిన రాజమహేంద్రవరం ఎంపీ పురంధేశ్వరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.



విజయవాడ ఉత్సవ్ కి హాజరు కానున్న గవర్నర్ ఎస్.నజీర్

## రేపుసాయంత్రం 6 గంటలకు పున్నమి ఘాట్ కు హాజరు



**అంకుశం ప్రతినిధి విజయవాడ : సెప్టెంబర్ 22 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ" సారథ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టీవ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్" 2వ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జనాబ్ యస్. నజీర్ విచ్చేయుచున్నారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 23వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు పున్నమి ఘాట్ వద్ద జరిగే విజయవాడ ఉత్సవ్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని ప్రకటించారు. సోమవారం రాజ్ భవన్ కు విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ముత్తవరపు మురళీ కృష్ణతో కలిసి స్వయంగా గవర్నర్ ఎస్.నజీర్ ను ఆహ్వానించటం జరిగిందని పేర్కొన్నారు. నగరానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తన్న విజయవాడ ఉత్సవ్ కి విచ్చేస్తున్న గవర్నర్ నజీర్ ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల వెంకన్నకు 15 బంగారు పతకాలు, రెండు వెండి తట్టలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 22:** శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాళి జీవోత్తమ మఠం మఠాధిపతి శ్రీమద్ విద్యాదీశ తీర్థ స్వామీజీ రూ.1.80 కోట్లు విలువైన 15 బంగారు పతకాలు, రెండు వెండి తట్టలను శ్రీవారికి సోమవారం నాడు తిరుమలలో బహుకరించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పేష్కార్ రామకృష్ణ కు స్వామీజీ కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొక్కసం ఇన్ ఛార్జ్ గురురాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేలి పల్లె సింధూర రెడ్డి.




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్:22** :గ్రంధాలయాలు దేవాలయాలు విద్యాలయాలు మానవ జీవిత మునుగడకు ప్రతిరూపాలు. ఆనాటి ప్రముఖ కవి విద్య సంస్కర్త రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు చెప్పిన ఒక మాటను ఉదాహరణంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి వాటిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర అమరావతి రాజధానిలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, గాలి నీరు లేక బ్రతకవచ్చునేమో గ్రాసమును లేక ఎట్లెట్లో గడపవచ్చునేమో.. గడపవచ్చునే ఒక గడియ నైన గ్రంథము లేని గ్రామం నందు....అని ఆనాటి కవి చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు చెప్పిన మాటలను , గాలి నీరు ఆహారం లేకపోయినా ఎలాగో బతకవచ్చు గ్రంథాలయాలు లేని గ్రామాలలో బతకడం కష్టమని ప్రముఖ మహా కవి చెప్పిన మాటలను వివరిస్తూ ఈ సందర్భంగా అసెంబ్లీ లో ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేకంగా గ్రంథాలయాల సమస్యలపై ప్రధానంగా ప్రస్తావించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పనిచేసే సిబ్బంది జీతాలకు తగినంత గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల స్థానిక సంస్థల నుంచి వచ్చే గ్రంథాలయ సెస్ ఆదాయాన్ని గ్రంథాలయాల నిర్వహణ కోసం కేటాయించాల్సి ఉంది కానీ చాలా చోట్ల స్థానిక సంస్థలు ఈ నిధులను వేరే అవసరాలకు వాడుకుంటూ గ్రంథాలయాలకు చెల్లించకుండా బకాయిలు పెడుతున్నారు. దీనివల్ల గ్రంథాలయాల అభివృద్ధి ఆగిపోవడం, తత్ఫలితంగా కొత్త పుస్తకాల కొనుగోలు లెకపోవడం ,నూతన గ్రంథాలయాల నిర్మాణం చేసుకోవడం వాస్తవమేనా అని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కోరుతున్నాను. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని అడిగారు. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండి వారికి అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వీటిని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తే అందులో ఉన్న విజ్ఞానాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటి లాగిన్ ,పాస్వర్డ్ లను లైబ్రరీలకు వచ్చే వారికి అందజేయడం వల్ల ఎంతో ఉపయోగకరంగా , సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఈ గ్రంథాలయాల్లో రెండు వేల పైచిలుకు పైగా లైబ్రరియన్లు, వాచ్మెన్లు రికార్డు అసిస్టెంట్లు పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని వీటిని భర్తీ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా ?అని సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి కోరారు.

# ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకాన్ని పెంచండి





- ప్రజల నుండీ 110 పిటీషన్లు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 22:** అనంతపురం జిల్లాలో ప్రజలకు పోలీస్ శాఖ పై నమ్మకాన్ని కలిగించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు చట్ట పరిధిలోని అంశాలను వెంటనే పరిష్కారం చూపాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు (22-09-2025) స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( %ూ+=ూ%) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ పాల్గొన్నారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ 110 పిటీషన్లు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.లిప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చట్టపరంగా పరిష్కారమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని...నిర్దేశిత గడువు లోపే ఫిర్యాదులకు పరిష్కారం చూపించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు.చట్ట పరిధిలో, పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రజల సమస్యలపై పోలీస్ విభాగం బాధ్యతగా స్పందిస్తుందని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతా మేలుకో..

- మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 22(అంకుశం పత్రిక): జిల్లాఎస్పీ నచికేత్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు "పోలీసు కళా-జాగృతి బృందం" ఇన్ఛార్జ్ నరసరామ్ బృందం ఆధ్వర్యంలో "ఓయువతా.. మేలుకో" నాటక ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, అనర్థాలు, సమాజంలోని రుగ్మతలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ... నేటి సమాజంలో యువత-విద్యార్థులు "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితువు పలికారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. పోరుమామిళ్ళ ఎస్ఐ కొండారెడ్డి మాట్లాడుతూ... "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు అన్నారు. "కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారికి అడ్డంగా స్తంభాలు నాటారు.. తొలగించి రస్తా చూపించండి



**రాప్తాడు, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 22:** జాతీయ రహదారి నుంచి రాప్తాడు, ప్రసన్నాయపల్లి రైతులు తరతరాల నుంచి రాప్తాడు చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న దాదాపు 300 ఎకరాలకు పూర్వం నుంచి రస్తా ఉందని, అయితే ప్రస్తుతం 300 సర్వే నెంబర్ లోని విడుగూరు వెంకటరాముడు, విడుగూరు నారాయణమ్మ అనే రైతులు రహదారి తమదేనంటూ దారికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు నాటి జెసిబితో మట్టిని అడ్డుగా వేయడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తహశీల్దార్ విజయకుమారికి రైతులు విన్నవించారు. ఈసందర్భంగా విద్యుత్తు స్తంభాలను తొలగించి రహదారిపై తవ్విన గుంతలను పూడ్చి , రైతులకు రస్తాను విడిపించాలని సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రైతులు రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రతిరోజు జాతీయ రహదారి నుంచి వందల సంఖ్యలో వాహనములు, ద్విచక్ర వాహనాలలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని, రహదారిని ఆక్రమించిన రైతులను విషయంపై నిలదీస్తే ఘర్షణకు వస్తున్నారని వాపోయారు. 300, 299 సర్వే నంబర్ల నుంచి పూర్వం ఉన్న దారిని చూపించాలని తహశీల్దార్ పి. విజయకుమారిని కోరారు.